తొలి సమయం
మంగళవారం । 12 । మే । 2026

# ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్ల పై మిల్లర్లు అధికారులు కాంట్రాక్టర్లు సెంటర్ నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ &మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**



**తొలి సమయం మహబూబాబాద్ మే 11**

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధికారులు,రైస్ మిల్లర్లు తో వరి ధాన్యం, మొక్క జొన్న కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం , మొక్క జొన్న పంటల కొనుగోళ్ల లో అధికారులు, రైస్ మిల్లర్లు కాంట్రాక్టర్ల, సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తెచ్చిన పంటలకు ఎఫెక్యు నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆదేశించారు,రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా హమాలీలను లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని వెంట వెంటనే లోడింగ్, అన్లోడింగ్ చేసి రొటేషన్ పద్ధతిలో పంపాలన్నారు, స్థానిక పరిస్థితులను బట్టి రవాణా సదుపాయాలను సమకూర్చుకోవాలనీ సూచించారు, రైతులను రైస్ మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, ధాన్యం కొనుగోళ్ల రవాణా తరలింపు విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ రెవెన్యూ పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారుధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, చైర్స్,వైద్య సేవలు అందించాలని, మొక్క జొన్న కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా ప్రాంతాల్లో అధికారులు సంబంధిత సిబ్బంది మొక్క జొన్నలు వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని కొనుగోలు చేసిన జొన్నలను వెంటవెంటనే తరలించాలన్నారు,ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల శాఖ అధికారి రమేష్, డిఎం సివిల్ సప్లై నరసింగరావు, సొసైటీ చైర్మన్ డీఎస్పీ తిరుపతిరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో బహుజన రాజ్యం

**త్యాగధనులు కలలుకన్న రాజ్యం కోసం**

**ఐక్యమవుధాం**

**టి ఆర్ పి పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు**

**పటేల్ వనజక్క**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే 11**

పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో మాజీ మావోయిస్టు నేత కామ్రేడ్ రాములు 12 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రాములు, సాంబశివుడు స్థూపాల వద్ద పూలు సమర్పించి, అమరవీరులకు జోహార్లు అర్పించి పటేల్ వనజ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించి వారి స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన సాంబశివుడు, రాములు ఇద్దరు వీరులు పీడిత ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. ఉద్యమకారులను జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిస్తున్న పాలకులు జనంలో కలిసిన ఉద్యమకారులను ఎన్నో వేధింపులకు గురిచేయడమే కాకుండా నయీం లాంటి నరహంతకులతో బెల్లి లలిత, సాంబశివుడు, రాములు లాంటి ఎంతోమది ఉద్యమకారులను చంపించారని అన్నారు. అలాంటి అమరుల స్ఫూర్తితో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. మెజార్టీ ప్రజలైన బహుజనులు ఆధిపత్య దోపిడీ కులాల పాలనలో స్వాభిమానం లేకుండా దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దోపిడీ కులాల పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఏర్పాటు చేసిన తీన్మార్ మల్లన్న పార్టీలో ప్రజా ఉద్యమకారులు, బహుజన ఉద్యమకారులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున చేరి రాష్ట్రంలో నీతి పాలనను నిర్మితం చేయాలని పిలుపునిచ్చారు. ఇంతకాలం త్యాగాలు బహుజన ప్రజలవి భోగాలు బ్రాహ్మణీయ దోపిడి కులాలవి అయ్యాయని తీన్మార్ మల్లన్న నాయకత్వంతో ఆ స్థితిని తిప్పికొట్టి మెజార్టీ ప్రజలకు రాజ్యాధికారం అప్పగించాలని, ఇప్పటి వరకు అసెంబ్లీ చూడని వాళ్లను అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా మల్లన్న ముందుకు సాగుతున్నాడని, మల్లన్న నాయకత్వంలో బహుజన ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టే జానయ్య మాట్లాడుతూ సాంబశివుడు, రాములు త్యాగాలు మరువ లేనివని, వారి త్యాగాల స్ఫూర్తితో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేసి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేసి పేద ప్రజల రాజ్యాన్ని స్థాపించి దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కునపురి రాములు సహచరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, కుమారుడు క్రాంతి, సాంబశివుడు కూతురు కావ్య, టి ఆర్ పి రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యాయవాదులు జన్ను పద్మ, కర్రు పావని, ఉద్యమ సహచరులు శ్రీశైలం, శంకరన్న, రాసాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఏఐయుకేఎస్ భారీ రైతు ప్రదర్శన బహిరంగ సభ

**"క్రియాశీల పోరాటాలే రైతు సమస్యలకు**

**పరిష్కారం" మోడీ ప్రభుత్వంపై రైతుల సమర గర్జన**



**తొలి సమయం,ఇల్లందు;మే , 11:**

వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోయిందని, రైతాంగం నిర్వహించే క్రియాశీల పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు. ఇల్లందు పట్టణంలో సోమవారం నిర్వహించిన ఏఐయుకేఎస్ జాతీయ ప్రథమ మహాసభల సందర్భంగా భారీ రైతు ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు.ఫారెస్ట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన రైతు మహా ర్యాలీ కొత్త బస్టాండ్, పోలీస్ స్టేషన్ మీదుగా సింగరేణి పాఠశాల గ్రౌండ్ వరకు సాగింది. ఎర్రజెండాలు చేతబట్టి వేలాది మంది రైతులు నినాదాలతో పట్టణ వీధుల్లో కదం తొక్కారు. రైతులు పండించిన పంటలకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన 2 + 50 శాతం కనీస మద్దతు ధర నిర్ణయించాలని, ఎంఎస్పీకి చట్టబద్ధ హామీ కల్పించాలని డిమాండ్ చేశారు.ర్యాలీకి ముందు అరుణోదయ కళాకారుల డప్పుల నృత్యాలు, గొంగడి బృందం ప్రదర్శనలు, చిన్నారుల నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పట్టణమంతా ఎర్రజెండాలతో ఎర్ర సముద్రాన్ని తలపించేలా మారింది.ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రదీప్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ అనుకూల పాలన కొనసాగుతోందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. స్వావలంబన, సార్వభౌమత్వం పేరుతో గొప్పలు చెప్పే కేంద్ర ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లోనై దేశీయ వ్యవసాయ రక్షణ చర్యలను బలహీనపరుస్తోందని అన్నారు."మతోన్మాద రాజకీయాలతో ప్రజలను విభజిస్తున్నారు"సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు. ప్రజలను మత ప్రాతిపదికన విభజిస్తూ యువతను నిరుద్యోగ సమస్యల నుంచి దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తూ కార్పొరేట్ పాలన నడుస్తోందని ఆరోపించారు.ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఎంఎస్పీ గ్యారెంటీ చట్టం అమలు చేయలేమని చెప్పడం రైతాంగానికి ద్రోహమని అన్నారు. మూడు రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం ఐక్యంగా పోరాడి వాటిని ఉపసంహరింపజేసిందని గుర్తుచేశారు. రైతులకు తక్షణ రుణసదుపాయం, రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేసి రైతులను దళారుల దోపిడీ నుంచి రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కట్టారం, విమల్ త్రివేది, తుమ్మలపల్లి ప్రసాద్, డిహెచ్ పూజారి, పాయం చిన్న చంద్రన్న, కృష్ణ గోగోయ్, ఎస్కే గౌస్, బి.రాము, ముద్దా బిక్షం, చంద్ర అరుణ, నాయిని రాజు, బుర్ర వెంకన్న, అమర్లపూడి రాము, మల్లీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.